



అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -9 బుధవారం 5 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -3 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సంచలనం సృష్టించిన
# తలనీలాల విక్రయం


### - అక్రమంలో అధికారులదే ప్రధాన పాత్ర

**- వెంట్రుకల సమస్యకు ఇంకా పరిష్కారమేలేదు - వక్ఫ్ బోర్డు సీఈఓకు మరోమారు ఫిర్యాదు**





**పర్వతగిరి/మార్చి 4(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో అక్రమంగా తలనీలాల అమ్ముకున్న సంగతి జిల్లాలో ఓ సంచలనం సృష్టించింది. అన్నారంలో జరిగిన ఘటన చర్చకాక ముందు కేవలం వెంట్రుకలే కదా అంటూ ఎవ్వరైనా తేలికపాటిగా తీసుకున్నారు. తల వెంట్రుకలు అమ్ముకుంటే లక్షల రూపాయలు వస్తాయన్న సంగతి ప్రచారంలోకి వస్తే గాని తెలియలేదు. ఇంతకుముందు సంవత్సరం 30 లక్షల రూపాయలతో తల వెంట్రుకల టెండర్ వేసేవారు. అధికారుల పుణ్యమాని ఇతరులతో కుమ్మక్కై 2 సంవత్సరాలుగా టెండర్ ఊసే లేకుండా చేశారు. అంతటితో ఆగకుండా తలనీలాల కొనుగోలుదారునితో బేరం కుదుర్చుకుని లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్నారు. దర్గా వద్ద జరిగిన అక్రమ వ్యవహారం ప్రచారంలోకి రాగానే వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ అప్రమత్తమయ్యారు. తలనీలాలు అమ్మితే వచ్చిన ఆదాయాన్ని వక్ఫ్ బోర్డులో జమ చేయడం జరిగిందని దారి మళ్ళించే ప్రయత్నాలు చేశారు. తీరా స్థానికులు హైదరాబాద్ లోని వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యాలయాన్ని చేరుకుని ఫిర్యాదు చేస్తే, వారికి అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాల విక్రయ సమాచారమే తెలియదన్న సంగతి బయటపడింది. ఇదంతా కేవలం స్థానికులకు ఫిర్యాదు చేస్తే సమాచారం సమస్యగా తయారయింది. ఒకవేళ గ్రామస్తులు పనిగట్టుకుని ఫిర్యాదు చేయకపోతే పరిస్థితి ఏమిటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



Date: 04-03-2025
Place: Hyderabad

To
The Chief Executive Officer,
Telangana State Wakf Board,
Hajj House, P.G. Road,
HYDERABAD – 500001.

Respected Sir,

Sub:- Request to immediate action – Mr.Gollapalli Ashok Kumar, S/o. Laxmaiah R/o. Annaram Sharief Village, Parvathagiri (M), Warangal District and Mr.Narapparaju Subba Rao S/o. Ranga Rao R/o. Janpad Village, Mandal Palakaveedu, Suryapet at Dargah Hzt. Yakoob Shaheed situated at Annaram Sharief Village, Parvathagiri (M), Warangal District – Encroachment of devotee hairs – Reg.
*****

I, Jadala Krishna, S/o. Late Ramulu, aged about 45 years, Resident of Annaram Sharief Village, Parvathagiri (M), Warangal District – 506365, Telangana State request your goodselves for the few lines above subject matter to take immediate action in this regard.

The above persons - Mr.Gollapalli Ashok Kumar, S/o. Laxmaiah R/o. Annaram Sharief Village, Parvathagiri (M), Warangal District and Mr.Narapparaju Subba Rao S/o. Ranga Rao R/o. Janpad Village, Mandal Palakaveedu, Suryapet at Dargah Hzt. Yakoob Shaheed situated at Annaram Sharief Village, Parvathagiri (M), Warangal District – Encroachment/theft of devotee (women) hairs since last two years, the said encroachment value is per year Rs.30.00 lakhs, total Rs.60.00 lakhs of worth hair encroached without any Wakf Board proceedings orders or any other kind of open auction.

The above two persons immediate action and also book the Police complaint and recover above funds from them, Wakf Board may not be loss any single amount; this is for your information for which act of kindness I shall ever grateful to you.

Thanking you,

Yours faithfully,
(Jadala Krishna)
S/o. Late Ramulu,
R/o. Annaram Sharief, Parvathagiri (M),
Warangal District – 506365,
Cell: 9440720250
And Villagers

TELANGANA STATE WAQF BOARD
04 MAR 2025
DR 2084

తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా అటు అధికారులు ఇటు అక్రమార్కులు చేతులు కలిపి లక్షల రూపాయలు దర్గా సొత్తును నిర్మొహమాటంగా కాజేశారు. జరిగిన ఘటనలో దర్గాకు చెందిన అధికారులదే ప్రధాన పాత్రగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వారి సహకారం లేకుండా అక్కడ నుంచి ఏమాత్రం అక్రమం జరిగే అవకాశం ఉండదు. అలాంటిది లక్షల రూపాయల దుర్వినియోగం అంటే అందులో వారి వాటా ఎంత మేరకు ఉంటుందో అర్థం చేసుకోవాల్సిందేనని దర్గా సమీపంలో మాట్లాడుతున్నారు. అలాంటి వారిపై హైదరాబాదు వెళ్లి ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు ఎందుకు? అన్న సందిగ్ధం చర్చగా మారింది. కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, సూపర్డెంట్ వ్రాతపూర్వకంగా అక్రమార్కుల పేర్లను రాసి ఇచ్చిన ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? రాజకీయ, అధికార ఒత్తిడిలు ఏమైనా ప్రభావం చూపెడుతున్నాయా? ఎందుకు చట్టపరమైన చర్యలు చేపట్టడం లేదు? ఇలా అనేక అనుమానాలు పునరావృతం అవుతున్నాయి. ఇలా అయితే ఫలితం లేదని గ్రహించిన మొదటి ఫిర్యాదు దారుడు మంగళవారం హైదరాబాద్ వక్ఫ్ బోర్డు సీఈఓ మహమ్మద్ అసదుల్లా కి తక్షణ చర్యలు చేపట్టాలని, వారిపై కేసులు పెట్టి చట్టపరంగా శిక్షించాలని, అక్రమంగా విక్రయించిన తలనీలాలు, నష్టం చేసిన 60 లక్షల టెండర్ ఆదాయాన్ని రికవరీ చేసి వక్ఫ్ బోర్డులో జమ చేయాలని కోరుతూ మరో ఫిర్యాదు చేశారు. సమర్పించిన ఫిర్యాదు స్వీకరించిన వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లా సానుకూలంగా స్పందించినట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు. అన్నారంలో చేపట్టిన విచారణ పూర్తి అయ్యింది. త్వరలో దోషులపై కేసు నమోదు చేసి, దర్గాకు ఏర్పరచిన నష్టాన్ని రికవరీ చేస్తామని తెలిపినట్లు వివరించారు. ఇంకా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవాలంటే ఎంత సమయం పడుతుందో వేచి చూడాల్సిందే మరి..

## చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ పై అవగాహన సదస్సు



గణపురం/మార్చి 4(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ (మోడల్) పాఠశాలలో టోల్ ఫ్రీ నెంబర్ పై మంగళవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మండల ఇన్చార్జి సాయిరాం ఆధ్వర్యంలో బాల బాలికల సహాయార్థం ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం హాజరైనారు. విద్యకు దూరమై బాల కార్మికులుగా మారిన, బాల్య వివాహాలు జరిగిన, బాధిత బాల బాలికలు ఎవరైనా ఉంటే 1098 /112 నంబర్ సంప్రదించాలని కోరారు. ఈ సేవలు 24 గంటలు జిల్లా కేంద్రంలో పని చేస్తాయని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ కళావతి, ప్రిన్సిపాల్ తిరుపతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ం

## సి సి కెమెరా నిఘా లో ఇంటర్ పరీక్షలు

### సిఎస్ వెంకటేశ్వరరావు

సత్తుపల్లి/మార్చి4(జర్నలిస్ట్ వార్త).:రేపటి నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలను సి సి కెమెరా నిఘాలో పర్యవేక్షనున్నట్లు సి ఎస్ , ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడితూ సత్తుపల్లి లో 7పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా ఫస్ట్ఇయర్ 1687, సెకండియర్ 1456మంది హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి పావుగంట ముందుగా రావాలని కోరారు, హాల్ టికెట్, పెన్స్, ప్యాడ్స్ తప్ప, ఎమీ వెంట తెచ్చుకోవద్దని సూచించారు., షూ, ఎలక్ట్రానిక్స్ , వాచ్స్ పెట్టుకోవద్దని గుర్తు చేశారు.

## జిల్లాలో పరీక్ష కేంద్రాలను గుర్తించాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/మార్చి 4(జర్నలిస్ట్ వార్త): జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్)–2025 నిర్వహణకు జిల్లాలో పరీక్ష కేంద్రాలను గుర్తించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మే 4న జరిగే నీట్ పరీక్ష నిర్వహణ సెంటర్ల ఎంపిక, కనీస సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షకు హన్మకొండ, వరంగల్ జిల్లాల్లోని సుమారు 6,300 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి అవసరమైన సెంటర్లు, 20 గదుల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు లేదా కళాశాలలను గుర్తించాలని చెప్పారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్, తాగునీరు, సీసీ టీవీల పర్యవేక్షణ, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉండే వాటిని పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిఈఓ జ్ఞానేశ్వర్, పరీక్షల కోఆర్డినేటర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు

### -డీజే సౌండ్స్ పెట్టి ఇబ్బంది కలిగించవద్ద

### -పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ ఐ హరిత




కల్లూరు/మార్చి4(జర్నలిస్ట్ వార్త): ఇంటర్, టెన్త్ క్లాస్ పరీక్షా కేంద్రాలలో పకడ్బందీగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్సై డి హరిత అన్నారు. మంగళవారం కల్లూరు మండలం లోని ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఎస్సై హరిత మాట్లాడుతూ ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి ,ఇతర పోటి పరీక్షలు ఉన్నందున పరీక్షా కేంద్రాల సరి హద్దులలో మద్యం, అసాంఘిక కార్యక్రమాలు, పలు ప్రార్ధన మందిరాలలో రాత్రి వేళలో అత్యధిక సౌండ్ తో సౌండ్ సిస్టములు పెట్టకూడదని కోరారు. వివాహ ఊరేగింపులలో ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగింస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజే ల యజమానులపై, వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపిస్తామని తెలిపారు. డీజే సౌండ్స్ నిర్వాహకులు, వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని ఆమె తెలిపారు.

# శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా

### - దీక్ష శిబిరంలో సత్తుపల్లి ఎంఎల్ఏ.మట్టా రాగమయి దయానంద్






సత్తుపల్లి/మార్చి4(జర్నలిస్టు వార్త): త్వరలోనే శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్గ్రామస్తులకు భరోసా కల్పించారు.సత్తుపల్లి మండలం–కిష్టారం గ్రామంలో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన శైలో బంకరును తొలగించాలని గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 23రోజులకి చేరుకొంది ఈ దీక్ష కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై మాట్లాడుతూ సింగరేణి నిర్లక్ష్య ధోరణి వలన కిష్టారం గ్రామ ప్రజలు శైలో బంకర్ వలన ప్రజలు అనారోగ్యపాలు అవుతున్నారన్నారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్తులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు,నరుకుళ్ళ రవి, మైనార్టీ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రక్షణ కల్పించండి



కల్లూరు/మార్చి4 (జర్నలిస్ట్ వార్త): జర్నలిస్టులపై భౌతికంగా, మానసికంగా సోషల్ మీడియా వేదికను చేసుకొని దాడులకు పాల్పడుతున్న చోటా నాయకులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం  పట్టణ ఎస్ఐ డి హరితకు కల్లూరు మండల జర్నలిస్టు సంఘాలు ఫిర్యాదు చేశాయి. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికగా పలువురు వ్యక్తులు జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, గతంలో పలువురు జర్నలిస్టులను చంపేస్తామని బెదిరించి భయబ్రాంతులకు గురి చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పోలీసు వారు విచారణ జరిపి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి నగదు అందజేత



గణపురం/మార్చి4(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం దేవాలయంలో హనుమకొండ లో నివసిస్తున్న బండి స్వరూప వారి కుమారుడు హేమంత్ గౌడ్ వారి తండ్రి కీర్తిశేషులు బండి సాయిల్ గౌడ్ (జర్నలిస్ట్) జ్ఞాపకార్థం శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు 5016 రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మునునూరి నరేష్ సరూప హేమంత్ లకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ బండారు శంకర్ బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ బటిక స్వామి దయ్యాల భద్రయ్య పాండవుల భద్రయ్య మాదాసు మొగిలి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టాలి

**- జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



**చిట్యాల/మార్చి4(జర్నలిస్ట్ వార్త):** అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టాలని భూపాలపల్లి జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు.మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలోని ఎంపీఎస్ఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ కొంతమంది రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి కేజీకి 7నుండీ 10 రూపాయలకు రేషన్ బియ్యాన్ని కొంటూ వాటిని మధ్య దళారీలకు ఎక్కువ రేటుకి అమ్ముకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మండలంలో ని రైస్ మిల్లర్లు పిడిఎస్ దొడ్డు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సన్నబియంగా మార్చి గ్రామాలలోని కిరాణాలలో ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆరోపియించారు.అక్రమంగా రేషన్ బియ్యని తరలిస్తు ప్రజలను మోసం చేస్తున్న అక్రమార్కులపై మండల రెవెన్యూ అధికారులు,జిల్లా కలెక్టర్ స్పందించి తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. దొడ్డు బియ్యం అక్రమ రవాణా రైస్ మిల్లర్ల రీసైక్లింగ్ వ్యవస్థలపై ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులు ఉక్కు పాదం మోపాలని కోరారు. లేనిపక్షంలో మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు కనకం తిరుపతి  నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/మార్చి4(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఏకే తండా గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ ఉత్సవాలలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి పాల్గొని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో కలిసి అమ్మవారికి మొక్కలు చెల్లించుకోవడం సంతోషదాయకంగా ఉందనీ అన్నారు.దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ కందికట్ల రాజయ్య,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,మాజీ యూత్ మండల అధ్యక్షులు ఎండి మహమ్మద్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య,రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి, చెవ్వ కాశీనాథం,చెడుపాక వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల ఎంపికను పూర్తి చేయాలి


**- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



హనుమకొండ/మార్చి 4(జర్నలిస్ట్ వార్త): మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపికపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకానికి జిల్లాలో ఎంతమంది ఎంపికయ్యారు. ఎన్ని దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయనే, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంపికకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించి, ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఈ పథకానికి తల్లితండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాల రక్షా భవన్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర. శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ. మాధవి, సోషల్ వర్కర్లు ఎం. శ్రీనివాసులు, జి. సునీత, ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యూ పి. విజయ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- డిసిసిబి చైర్మన్ దొండపాటి**



ఖమ్మంబ్యూరో/మార్చ్4(జర్నలిస్ట్ వార్త): క్యూఆర్ కోడ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావుఅన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం ప్రధాన కార్యాలయంలో బ్యాంక్ అధ్యక్షులు  దొండపాటి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్యూ ఆర్  కోడ్ సేవలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని డిసిసిబి బ్యాంక్ ఖమ్మం వినియోగదారులకు, రైతులకు, వ్యాపారులకు, అందుబాటులోనికి తీసుకురావడం జరిగిదన్నారు. ఈ సదుపాయం ద్వారా వినియోగదారులు, రైతులు  వ్యాపారుల కు నగదు బదిలీ సులభతరం కానున్నదని స్పష్టం చేశారు. బ్యాంకు నందు ప్లానింగ్, డెవలప్మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ  విభాగం ద్వారా బ్యాంక్ యొక్క వినియోగదారులకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని అనేక రకాల సదుపాయాలకు రూపకల్పన చేసి వినియోగదారులకు బ్యాంకు సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ విభాగం సులభతరం చేయుటకు కృషి చేస్తుందనితెలిపారు. దీనిలో భాగంగానే క్యూఆర్ కోడ్ సదుపాయం అందుబాటులోకి తీసుకురావడం జరిగిదన్నారు. క్యూ ఆర్ కోడ్ సదుపాయాన్ని డిసిసిబి బ్యాంక్ ఖమ్మం వినియోగదారులు వారి వ్యాపారంలో నగదురహిత లావాదేవీలకు ఉపయోగించుకుని వారి వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని తెలిపినారు. ఈ సమావేశంలో బ్యాంకు పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సీఈవో శ్రీ ఎన్.వెంకట ఆదిత్య , బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పరీక్షలు రాయాలి

**-మట్టా దయానంద్ విజయకుమార్**





సత్తుపల్లి/మార్చి 4(జర్నలిస్టు వార్త): విద్యార్థులు తమ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పరీక్షలు రాయాలని ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండలంలో యువ సేవా సమితి ఆధ్వర్యంలో  బాలికల కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా 200 మంది విద్యార్థినీ లకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ సేవా సమితికి,  ఇలాంటి గొప్ప కార్యాలు చేయడానికి పూనుకున్న యువ సేవా సమితి మరెన్నో కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుతూన్నామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయంలోశ్రద్ధతో చదువుతె ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చాన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, నా దత్తపుత్రికైనా ఈ కళాశాల గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో తీసుకొచ్చిన ర్యాంక్ ఈ సంవత్సరం కూడా తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. అనంతరం యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులు చక్కగా చదువుకొని ముందుకు సాగాలని సేవా సమితి వారు అన్నారు. యువసేవ సమితికి సహకరిస్తున్న ప్రతి ఒక్కదాతకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు , గాయత్రి పెయింట్ షాప్ యాజమాన్యులు శివ విజనరీ జూనియర్ లైన్మెన్ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ పరీక్ష ప్యాడ్స్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు యువ సేవా సమితి ఇన్చార్జీలు ఈదుల ప్రిన్స్, తన్నీరు మురళి, సేవా సమితి సభ్యులు మల్లెల వెంకీ పూర్ణ కంటి శ్యామ్, జానపాటి సాత్వికప్రదీప్, అభిలాష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షిక మహోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్**



భూపాలపల్లి/మార్చి 4(జర్నలిస్ట్ వార్త): మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో గణేశ నవగ్రహ సహిత భక్తాంజనేయ స్వామి వారి దేవాలయ 14వ, వార్షిక మహోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. భూలక్ష్మీ, మహాలక్ష్మీ, సహిత గ్రామ శిల కనకదుర్గ దేవతల 10వ, వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా కొనసాగాయి. ఈ మహోత్సవాల్లో దేవాలయ కమిటీ, గ్రామస్తుల ఆహ్వానం మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తాంజనేయ స్వామి, భూలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో మెట్టుపల్లి గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మెట్టుపల్లి గ్రామ ఆలయ అభివృద్ధి, గ్రామ అభివృద్ధి కొరకు తన వంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వేడుకల్లో భాగంగా ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## నితిన్ కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



రాయపర్తి/మార్చి 4(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామ మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర కుమారుడు చిర్ర నితిన్ ఇటివల ఆత్మహత్య మృతి చెందగా మంగళవారం నితిన్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈధులకంటీ రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజ రాణి, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, గుగులోత్ యాకూబ్ నాయక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కనీసం 60 మంది కూలీలతో పనులు మొదలు పెట్టాలి

- రిజిస్టర్లు జాబ్ కార్డ్ అప్ డేట్ చేయాలి
- లేబర్ రిపోర్ట్ తక్కువగా ఉంటే చర్యలు తప్పవు
- పర్వతగిరి ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్



పర్వతగిరి/మార్చి 4(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో డిమాండ్ చేసి కనీసం 60 మంది కూలీలతో పనులు మొదలు పెట్టాలని అన్నారు. 80 రోజుల పైబడి పని చేసిన కుటుంబాలకు పని కల్పించి, వారికి 100 రోజులు పూర్తి చేయించాలన్నారు. 7 రిజిస్టర్లు జాబ్ కార్డులు అప్ డేట్ చేయాలని, నర్సరీలలో అన్ని బాగ్స్ లలో నారు లేదా విత్తనాలు ఉండాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఏ గ్రామంలో నైనా లేబర్ రిపోర్ట్ తక్కువ ఉంటే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఉన్న మొక్కల రక్షణకు వాచర్ లు ఉండాలన్నారు. బ్రతికి ఉన్న మొక్కలకు మెయింటెనెన్స్ ఇవ్వాలని, జూల్కె నెలలో మొక్కలు నాటుటకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీఓ సుశీల్ కుమార్, ఈసీ రాజు, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు యాకూబ్ నాయక్, అశోక్, టెక్నికల్ అసిస్టెంట్లు అన్వేష, స్రవంతి, గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


## మల్లన్న దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు



ఐనవోలు/మార్చి 4(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం హుండీ ఆదాయం లెక్కించారు. మంగళవారం కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం దేవదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో హుండీ ఆదాయం లెక్కించినట్లు తెలిపారు. వివిధ అర్జితసేవ టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయంతో పాటు హుండీ ఆదాయం కలుపుకుని మొత్తం 1,78,58,966 రూపాయల ఆదాయం సమకూరిందని వివరించారు. హుండీలో వెలువడిన మిశ్రమ వెండి బంగారం సీల్ చేసి, తిరిగి హుండీలోనే వేసినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పోలీసులు, దేవాలయ నిర్వాహకులు, సేవా సమితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి కన్వేయర్ బెల్ట్

**గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం 8 మంది గల్లంతు**
**11 రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు**
**తాజాగా కన్వేయర్ బెల్టును పునరుద్ధరించిన సిబ్బంది**
**కన్వేయర్ బెల్టు సాయంతో బురద బయటికి తరలిస్తున్న సహాయక బృందాలు**



**నాగర్ కర్నూలు మార్చి 4(జర్నలిస్ట్ వార్త):** గత నెల 22న నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో 8 మంది గల్లంతయ్యారు. వారి కోసం గత 11 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్ లో కొన్ని అడుగుల మేర బురద పేరుకుని ఉండడంతో సహాయక బృందాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. టన్నెల్ వద్ద కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వచ్చింది. సాంకేతిక సిబ్బంది కన్వేయర్ బెల్టును పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్టు సాయంతో టన్నెల్ లోని బురదను బయటికి తరలిస్తున్నారు. దాంతో, సహాయక చర్యల్లో కొద్ది మేర పురోగతి కనిపించింది. దీనిపై అధికారులు స్పందిస్తూ... ఘటన స్థలం నుంచి 6 వేల క్యూబిక్ మీటర్ల బురదను తొలగించాల్సి ఉందని తెలిపారు. టన్నెల్ లో 200 అడుగుల వరకు బురద, మట్టి, రాళు పేరుకుపోయాయని వివరించారు.

# లబ్ధిదారుల ఎంపిక న్యాయబద్ధంగా నిర్వహించాలి

- నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరయ్యాయి
- ఎంపిక చేయడంలో ఎలాంటి అవకతవకలు ఉండరాదు
- లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ/మార్చి 4(జర్నలిస్ట్ వార్త):** పథకాల అమలులో లీడర్, క్యాడర్ ఎవ్వరైనా సరే, పైసలు వసూలు చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమావేశమైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ముగుస్తున్న క్రమంలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల మంజూరు అయ్యాయని తెలిపారు. మంజూరు చేయడానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో ఉన్న నిజమైన అర్హులను ఎంపిక చేసి, ఇందిరమ్మ ఇళ్లు పథకంలో ఉండేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నాయకులు వార్డులలో ప్రతిరోజూ పర్యటించి లబ్ధిదారుల ఎంపిక విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అటు ప్రజలకు ఇటు తనకు మధ్య వారధిగా ఉంటూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి మోసపూరిత పాలనకు తావు ఇవ్వకుండా నాణ్యమైన పరిపాలన అందిస్తామని నమ్మిన ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత ప్రజా ప్రతినిధిగా వారిపై ఉందని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు న్యాయ బద్దంగా నిర్వహించాలి. నమ్మకంతో ఆదరించి బాధ్యతలు కల్పించిన ప్రజల కోసమే పని చేయాలని అన్నారు. నిర్వర్తించే బాధ్యతలపైనే పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వ సహకారం, నాయకులు సమన్వయం, ప్రజల ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం అన్ని సర్వేలలో మంచి ఫలితాలను సాధించిందన్నారు. ఇలానే భవిష్యత్ లో ఉండాలని నాయకులకు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు సూచించారు. గడిచిన 14 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. సమస్యాత్మక గొడవలు, భూ పంచాయతీ సమస్యలపై నాయకులు ఆసక్తి చూపుతున్నారని మండిపడ్డారు. గత పాలకుల ప్రవర్తనతో ప్రజలు విసుగెత్తారు. అలాంటి ప్రజలకు మరోసారి అదే పరిస్థితి కల్పించేలా ప్రయత్నిస్తే ఎవ్వరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనక్కి తగ్గే సందర్భమే లేదన్నారు. న్యాయపరంగా ప్రభుత్వం కల్పించిన ఇళ్ళ నిర్మాణ వ్యవహారంలో అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్, మామిండ్ల రాజు, సయ్యద్ విజయ శ్రీ రాజాలి, మానస రాంప్రసాద్, నెక్కొండ కవిత కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, అంబేద్కర్ రాజు, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు జనార్ధన్, జిల్లా ఆర్టిఏ సభ్యులు పల్లకొండ సతీష్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నేతలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి కి ఘన నివాళి

### -ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





వైరా/మార్చి4 (జర్నలిస్ట్ వార్త): దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 09 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 09 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ,మాట్లాడుతూ స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి , జిల్లా లో మంత్రిగా వుండి ప్రజల మన్నానులు పొందిన గొప్పనాయకుడు ప్రజా జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించిందాన్నారు. అలాంటి మహనీయులు జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయ్యాలో జీవించాలన్నారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూరంపల్లి రామారావు, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ధర్నా రాజశేఖర్, ఆది ఆనందరావు, జవ్వాజి నాగరాజు, కోటేష్ నాయక్, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా (గన్ను),ధరావత్ శంకర్ నాయక్, తెళ్ళూరి వీరయ్య, ఐఏఎస్ నాగేశ్వరరావు, మెరుగు వెంకటి, వాంకుడోత్ బిక్య, రామ్ లాల్, నారపోగు నాగరాజు, తదితర పాల్గొన్నారు.

# సైలో బంకర్ డ్యామేజ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- కిస్టారం గ్రామ ప్రజలకు పునరావాసం కల్పించాలి - బిజెపి నాయకులు రామలింగేశ్వరరావు, వీరంరాజు**



సత్తుపల్లి/మార్చి4(జర్నలిస్ట్ వార్త): కిష్టారం గ్రామంలో సింగరేణి సైలో బంకర్ బీటలు వారిన ఘటనలో బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులకు తక్షణమే పునరావాసం కల్పించాలని భారతీయ జనతా పార్టీ నేతలు నంబూరి రామలింగేశ్వరరావు, భాస్కర్ణి వీరంరాజు డిమాండ్ చేశారు. మంగళవారం సత్తుపల్లి బీజేపీ కార్యాలయంలో బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, సత్తుపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వీరం రాజు, సత్తుపల్లి స్థానిక బీజేపీ నేతల ఆధ్వర్యంలో విలేకరుల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైలో బంకర్ డ్యామేజ్ వల్ల విపరీతంగా పెరిగిన దుమ్ము ధూళి కారణంగా గ్రామ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడిందని, ఇక్కడి ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లుతుంటే, సింగరేణి యాజమాన్యం ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం దిగ్భ్రాంతికరమైన విషయమని అన్నారు. గ్రామానికి, నేషనల్ హైవేకు అతి సమీపంలో సైలో బంకర్ నిర్మించడానికి అనుమతులు ఎలా ఇచ్చారు..? భద్రతా నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి భారీ నిర్మాణం ఎలా సాధ్యమైంది,దీనికి బాధ్యులెవరు..? సైలో బంకర్ డ్యామేజ్‌కు ఎవరు బాధ్యత వహించాలి..? సింగరేణి పర్యవేక్షణ విఫలమైందా..? కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ విభాగం విఫలమైనా,గ్రామ ప్రజల ఆరోగ్య నష్టానికి పరిహారం ఏదీ,ప్రజల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, వారిని ఆదుకునే చర్యలు ఎందుకు చేపట్టడం లేదు,గ్రామ ప్రజలకు తక్షణమే పరిహారం అందించాలన్న ప్రశ్నలు రికేతించారు. తక్షణమే గ్రామ ప్రజలకు పునరావాసం కల్పించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, సింగరేణికి పూర్తిస్థాయి ఐఏఎస్ అధికారిని నియమించాలని సూచించారు. సింగరేణి అనుమతులు, విజిలెన్స్, ఫైనాన్స్ సహా ఇతరత్రా బాధ్యతలు ఒకే వ్యక్తి నిర్వహించడం వల్ల అవకతవకలు పెరిగాయని,అందుకే పూర్తిస్థాయి విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల సహ ఇంచార్జి ఇప్పటికే ఈ ఉదంతం పై హెూం మంత్రి అమిత్ షా ని కలిసి విజిలెన్స్ ఎంక్వయిరీ కోరారని గుర్తు చేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, అటవీ,పర్యావరణ శాఖా మంత్రి భూపేంధర్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు, రాఘవరావు, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బాణోత్ విజయ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగస్వామి, రాంబాబు, తల్లాడ మండల మాజీ అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, బొర్రా నరసింహారావు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.